www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను.
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

శుక్రవారం 04-09 - 2026
సంపుటి : 2 సంచిక : 126
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 04
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



## ఇరాన్ను అణుశక్తిగా మారకుండా నిరోధిస్తాం

**ఏ దేశమూ ఇరాన్కు సహాయం చేయకూడదు**
**ఇరాను సాయం చేసే దేశాలపై ఆంక్షలు విధిస్తాం**
**ఇరాన్తో వాణిజ్యంపై భారత్కు అమెరికా హెచ్చరిక**
**మోదీ, ఇరాన్ అధ్యక్షుడు భేటీ నేపథ్యంలోవ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 03:** ఇరాన్ తో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోబోతోందన్న వార్తలను అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కొట్టిపారేశారు. అయితే, అమెరికా ఆంక్షలను తప్పించు కోవ డానికి ఇరాను ఏ దేశం సహక రించినా, ఆ

2వ పేజీలో...

# కొండా సురేఖ బర్తరఫ్

- మంత్రివర్గం నుంచి ఉద్వాసన
- రాజీనామాకు నిరాకరించిన సురేఖ
- బర్తరఫ్ నిర్ణయం తీసుకున్న రేవంత్
- గవర్నర్ కు సిఎం రేవంత్ రెడ్డి లేఖ
- సిఎం నిర్ణయానికి హైకమాండ్ ఓకే..
- చిన్నారెడ్డి పైనా కాంగ్రెస్ పార్టీ వేటు





2వ పేజీలో...

**హైదరాబాద్, సెప్టెంబర్03:** కొండా సురేఖను బర్తరఫ్ చేస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. కొండా సురేఖ బర్తరఫ్ లేఖను గవర్నర్‌కు పంపించారు. రాజీనామాకు కొండా సురేఖ అంగీకరించకపోవడంతో లోక్‌భవన్‌కు సీఎంవో లేఖ పంపించింది. మరోవైపు చిన్నారెడ్డిపై కాంగ్రెస్ అధిష్ఠానం వేటు వేసింది. ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆమె రాజీనామాకు ససేమిరా అనడంతో బర్తరఫ్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమచారాం. ఇమేరకు ఢిల్లీ అధిష్ఠానం నుంచి సీఎంవోకు ఆదేశాలుప్లానింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియమించారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణిని నియమిస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది.


## బీసీలను అవమానించిన సీఎం రేవంత్ కొండా సుష్మిత



**హైదరాబాద్03:** తల్లి కొండా సురేఖ బర్తరఫ్పై కొండా సుస్మిత స్పందించారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మా అమ్మను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానించారు. బీసీలను రేవంత్ రెడ్డి టార్గెట్ చేశారు. నేను పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదు ఒక వ్యక్తికి వ్యతిరేకంగా మాత్రమే మాట్లాడాను. బండి సంజయ్ కొడుకుపై పోక్సో కేసు నమోదైనప్పుడు, కొడుకు చేసిన తప్పుకు తండ్రిని ఎలా అరెస్టు చేస్తామని రేవంత్ అన్నారు. మరీ..నేను చేసిన వ్యాఖ్యలకు మా అమ్మను ఎలా బలి చేస్తారని నిలదీసారు.రేవంత్ రెడ్డి...వన్ టైం జడ్పీటీసీ, వన్ టైం ఎమ్మెల్సీ, వన్టైమ్ ఎమ్మెల్యే, వన్ టైమ్ ఎంపి అని గుర్తు చేసారు.

## చట్టబద్ధతోనే దత్తత ప్రక్రియ

**అక్రమ దత్తతకు వీలులేదు ... రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పు**



**హైదరాబాద్,సెప్టెంబర్ 03:** రాష్ట్రంలో బాలల సంరక్షణ కేంద్రాలు, సంక్షేమం, పునరావాసానికి సంబంధించిన వ్యవస్థల పనితీరుకు సంబంధించిన వివరాలపై హైకోర్టు బుధవారం ఆరా తీసింది. అక్రమ దత్తతకు సంబంధించిన పిటిషన్పై విచారణ సందర్భంగా చట్టబద్ధ దత్తత ప్రక్రియ తప్పనిసరని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. 2 మాసాల నుంచి మూడేళ్ల వయసున్న చిన్నారులు అక్రమ దత్తతకు గురైనట్లుగా ఆరోపణలతోపాటు నమోదైన ఎఫ్ఐఆర్లో అసలైన తల్లిదండ్రులను గుర్తించడంలో పోలీసుల వైఫల్యాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ మేరకు డీఎన్ఏ శాంపిల్స్ సేకరణ వంటి శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలంటూ హోంశాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో వారంలోగా నివేదికను దాఖలు చేయాలని ఆదేశించింది.

## రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలి

**మాజీ మంత్రి హరీష్‌రావు**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలని మాజీ మంత్రి హరీష్‌రావు హితవు పలికారు. అంబర్ పేట బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాట్లలకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే కేసీఆర్ పై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని మండిపడ్డారు. మైకు దొరికితే కేసీఆర్ను విమర్శించడమే అజెండాగా పెట్టుకున్నారని స్పష్టం చేశారు. ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు ఆయన రాజకీయ సంస్కారానికి అడ్డం పడుతున్నాయని విమర్శించారు.కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు మాని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఎన్నికల హామీల అమలుపై సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## మోదీని కలిసి తెలంగాణ హక్కులు అడగాలి

**కేంద్ర నిధులు, ప్రాజెక్టులపై ప్రశ్నించాలి**
**బీజేపీకి మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్**



2వ పేజీలో...

**హైదరాబాద్,సెప్టెంబర్ 3:** తెలంగాణలో బీజేపీ నేతలు తమ పార్టీలోని అంత ర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజ నాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్లో కూర్చొని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమ ర్శించడం కాకుం డా ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని నిలదీ యాలని సవాల్ చేశారు.తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని పొన్నం ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడే దమ్ము చూపించాలని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు మంజూరవుతున్న తీరును తెలంగాణ విషయంలో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే రాజకీయ ఉనికి కాపాడుకోవచ్చని భావించడం సరికాదన్నారు. ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించి రాష్ట్ర హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు. గతంలో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు

## భూభారతి పేరిట భూహారతి

**ఎంపి ఈటల రాజేందర్**



సికింద్రాబాద్ ధరణి మారినా ధోరణి మారకపోగా.. భూభారతి తీసుకువచ్చి భూహారతి చేస్తున్నారు. మల్కాజిగిరి మినీ ఇండియా ఇక్కడ అన్ని రాష్ట్రాల, ప్రాంతాల వారున్నారు. రేవంత్ పుణ్యమా అని వందల కాలనీలు 22ఏ కింద నిషేధిత జాబితాలోకి వెళ్ళాయని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ప్రపంచ చరిత్ర హిట్లర్ ను దుర్మారుడుగా గుర్తు పెట్టుకుంటే, తెలంగాణ రేవంత్ రెడ్డి ను గుర్తుపెట్టుకుంటుంది. చివరికి పి అండ్ టి కాలనీ, మహేంద్రహిల్స్ 22ఏ కింద పెట్టారు. అమ్ముకోకుండా, బ్యాంకులోనుకి పోకుండా చేస్తున్నారు. - ఇది ఒక తుగ్లక్ పాలన అని ప్రజలంటున్నారు. 22ఏ ను రద్దు చేయమని అడగడం లేదు. పేదల భూములు, ఇళ్లను జాబితా నుండి తొలగించమని అడుగుతున్నాం. తప్పు అధికారులు చేస్తే వారిని సర్వీస్ నుండి తొలగించండి. మీరు చేస్తే రాజీనామా చేయండి. 90 లక్షల మంది బాధితులున్నారు. నంగనాచి మాటలు బంద్ చేసి నిషేధాన్ని తొలగించాలి. ఇందిరాపార్క్ వద్ద 5, 6 వ తేదీల్లో బీజేపీ ఎంపీ, ఎంపీలు దీక్ష చేస్తున్నాం. ఐదవ తేదీ ఉదయం 10 గంటల వరకు వేలాదిగా తరలి రావాలని ప్రజలను, బాధితులను కోరుతున్నామని అన్నారు.



## మీడియా సమావేశంలో కొండా సురేఖ

**ప్రజలకే మేం జవాబుదారీ**

**హైదరాబాద్ 03:** అధిష్టానం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంది. ఒక్కమాట నాకు చెప్పలేదు.. నేరుగా భర్తరఫ్ చేసారని కొండా సురేఖ అన్నారు. గురువారం నాడు ఆమె మీడియాతో మాట్లాడారు.ఉరిశిక్ష అమలు చేసే సమయంలో కూడా ఉరివేస్తున్నాం..అని చెప్తారు.. చివరికొరిక ఏమైనా ఉందా అని అడుగుతారు. కానీ కావాలని కక్ష కట్టి కుట్ర చేసి తిరుపతి రెడ్డి... తదితరులు..నన్ను తీసేయించారని అన్నారు. సుమంత్ విషయంలో కూడా అంతా కుట్ర చేసారు..సుమంత్ పేరు చెప్పి నేరాలు సెటిల్మెంట్లు చేసి కావాలని బద్నాం చేశారు. సుమంత్ కేసును సీసీఎస్ కు బదిలీ చేసి టార్గెట్ చేసి మరీ వేధిస్తున్నారు. నేను మంత్రిగా ఉ ండగా మా ప్రభుత్వంలో ఇంత జరుగుతోంది. ఎవరైతే నన్ను బర్తరఫ్ చేయించిన వారిలో మల్లు రవి ఉ న్నాడు.. ఆయన తిట్టలేదా పార్టీని. మాజీ సీఎం రోశయ్య ఏకంగా విధవ రాజ్యం ఏలుతోందని ఇందిరాగాంధీని తిట్టాడని అన్నారు.యాబై కోట్లు ఇచ్చి పీసీసీ అధ్యక్ష పదవి కొన్నాడు అని తిట్టిపోసిన వాళ్ళని ఎందుకు వదిలేశారు. ప్రజలనుండి రాజకీయాల్లో పైకి వచ్చాం... ప్రజలకే మేం జవాబుదారీ. కడియం శ్రీహరి కూడా నాగురించి మాట్లాడుతున్నాడు.నా కూతురు అంటే నన్ను తీసేస్తారా..? నాకు చెప్పాపెట్టకుండా నన్ను తీసేస్తారా..నాకు జరిగిందే

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం...

**మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్**



**హైదరాబాద్03:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం నాడు వెస్ట్ మారేడ్ పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో అయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం లో చేపట్టిన అభివృద్ధి పనులకే రేవంత్ సర్కార్ ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. సనత్ నగర్ టిమ్స్ హాస్పిటల్, ముసారాం బాగ్ బ్రిడ్జి, సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఎవరి హయాంలో ప్రారంభమయ్యాయో ప్రజలకు తెలవదా. రాష్ట్రంలో పాలనను గాలికొదిలి ఢిల్లీలో ముఖ్యమంత్రి, మంత్రులు వుంటున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం మోసం చేసింది. వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమో సాధించినట్లు పత్రికలలో పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు..ప్రభుత్వ దోపిడీపై వారం రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.

# మీడియా సమావేశంలో కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి...

మీకు జరుగుతుంది..! ఇబ్బంది పడుతున్న నేతలారా.. బయటకు రండి.. గళం విప్పండని అన్నారు.ప్రభుత్వంలో జరుగుతున్న వ్యవహారాలపై నోరు విప్పండి. లేదంటే నష్టం తప్పదు.. నా పదవి తీసేయడం వేరు.. నాకు ముందే చెప్పాల్సింది. బీసీ రిజర్వేషన్లు మేము చేశాం అంటున్న సీఎం రేవంత్ ఒక బీసీ మహిళ మంత్రి పదవి ఎలా తీసేసారో చెప్పాలి. ప్రభుత్వం సర్దుకోవాలి.. మార్చుకోవాలి.. మున్సిపల్ కార్పొరేషన్స్ ఎన్నికలు రాబోతున్నాయి.మోనోపోలీ వ్యవహారం తప్పు..నేను పదేళ్లు సీఎం అని ఆయనకు ఆయన చెప్పుకోవడం తప్పు.ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించడం తప్పని అన్నారు.మీడియా సమావేశంలో ఆమె లేఖ విడుదల చేసారు. .అందులో అన్ని అంశాలు పేర్కొన్నట్లుగా చెప్పారు.

# మోదీని కలిసి తెలంగాణ హక్కులు అడగాలి

మొదటిపేజీ తరువాయి...

పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని పొన్నం నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తుందన్నారు. తెలంగాణకు సంబంధించిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు. ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని మంత్రి ఆరోపించారు. రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన పన్నుల వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. తెలంగాణకు పెండింగ్లో ఉన్న మెట్రో రైల్, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్ తదితర ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిసి నిధులు, ప్రాజెక్టుల పై స్పష్టమైన హామీ తీసుకురావాలని పొన్నం ప్రభాకర్ సూచించారు.

# కొండా సురేఖ బర్తరఫ్

మొదటిపేజీ తరువాయి...

ససేమిరా అంటున్న సురేఖతెలంగాణ రాజకీయాల్లో కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖపై కాంగ్రెస్ అధిష్ఠానం వేటు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆమె కుమార్తె సుస్మిత పటేల్ చేసిన తీవ్ర విమర్శల నేపథ్యంలో, క్రమశిక్షణ చర్యల్లో భాగంగా మంత్రి పదవికి రాజీనామా చేయాలని సురేఖను హైకమాండ్ ఆదేశించింది. ఈ పరిణామంతో ఆమె కేబినెట్ నుంచి వైదొలగడం ఖాయమైపోయింది.గత కొంతకాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత పటేల్ చేస్తున్న వ్యాఖ్యలు, ఆరోపణలు పార్టీలో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ విచారణ జరిపి, అధిష్టానానికి ఒక నివేదిక సమర్పించింది. ఈ నివేదికను, రాష్ట్ర పార్టీ నేతల అభిప్రాయాలను తీవ్రంగా పరిగణించిన కాంగ్రెస్ పెద్దలు, కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించాలని నిర్ణయించారు.ఇందులో భాగంగా నేడు సాయంత్రంలోగా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కొండా సురేఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఆమె స్వయంగా తప్పుకోని పక్షంలో, తక్షణమే బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కొండా సురేఖ బర్తరఫ్‌కు సంబంధించిన సిఫార్సు లేఖ గవర్నర్‌కు చేరినట్లు కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.వాస్తవానికి, ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లి వచ్చిన కొండా సురేఖ దంపతులు, అక్కడి పరిణామాలపై గురువారం మీడియా సమావేశంలో వివరణ ఇవ్వాలని భావించారు. అయితే, వారు స్పందించేలోపే అధిష్టానం ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. కొండా సురేఖ అనుచరులు, కార్యకర్తలు ఈ వార్తతో షాక్‌కు గురయ్యారు. పనిచేయని ఒత్తిడితెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ వ్యవహారం చినికి చినికి గాలివానలా మారుతున్నట్లు తెలుస్తోంది. బుధవారం ఢిల్లీలో జరిగిన పరిణామాలతో ఈ వివాదం పతాక స్థాయికి చేరినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదని, అయినా తనకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు పంపడమే తప్పని కొండా సురేఖ మరోసారి స్పష్టం చేసినట్లు సమాచారం.పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్ రెడ్డి ఎలా అంటారని ఆమె ప్రశ్నించినట్లు తెలిసింది. అంతేకాకుండా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలపై వచ్చిన కమిషన్ల ఆరోపణల సంగతేంటని నిలదీసినట్లు చెప్పుకుంటున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా, మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఒత్తిడి వస్తే తాను పార్టీకి భిన్నమైన వైఖరి తీసుకుంటాననే సంకేతాలు పంపినట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇది కేవలం ఒత్తిడి వ్యూహమా లేక కొండా కుటుంబం వద్ద 'ప్లాన్ బి' ఏదైనా ఉందా అనే కోణంలో పార్టీలో చర్చ మొదలైంది.ఇదే సమయంలో, వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా సంచలన వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. బయటి నుంచి వచ్చిన వారు పార్టీని కబ్జా చేయాలని చూస్తున్నారని, తెలంగాణలో మళ్లీ వైఎస్సార్ పాలన తెస్తామని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అటు ఢిల్లీలో సురేఖ, ఇటు తెలంగాణలో రాజగోపాల్ రెడ్డి ఒకేసారి కీలక వ్యాఖ్యలు చేయడం కాకతాళీయమేనా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.వాస్తవానికి, సీఎంపై తన కుమార్తె చేసిన వ్యాఖ్యలను సురేఖ మొదట్లోనే ఖండించి ఉంటే వివాదం ఇంత దూరం వచ్చేది కాదని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. భర్తకు ఎమ్మెల్సీ పదవి కోసం మొదలుపెట్టిన ఒత్తిడి వ్యూహం, చివరికి సురేఖ మంత్రి పదవికే ఎసరు తెచ్చిందా అన్న చర్చ పార్టీలో జోరుగా సాగుతోంది.

# ఇరాన్ను అణుశక్తిగా మారకుండా నిరోధిస్తాం

మొదటిపేజీ తరువాయి...

దేశం కూడా తీవ్రమైన ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు.కిర్గిజైన్లోని బిష్కెక్లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెషియాన్తో భేటీ అయిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "భారత్, ఇరాన్ మధ్య వాణిజ్య ఒప్పందం ఉందని నేను అనుకోవడం లేదు" అని రూబియో ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. అయితే, ప్రపంచంలోని చాలా దేశాలు తమ విదేశాంగ విధానాలను స్వతంత్రంగా రూపొందించుకుంటాయని, ఇరాన్తో సంప్రదింపులు జరుపుతాయని ఆయన అంగీకరించారు. అవసరమైనప్పుడు ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులతో తాము కూడా చర్చలు జరిపినట్లు ఆయన గుర్తుచేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో చేసిన హెచ్చరికను రూబియో పునరుద్ఘాటించారు. "అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్కు ఏ దేశం సాయం చేయకూడదు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి, అణ్వాయుధాన్ని నిర్మించడానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను ఇరాన్కు కల్పించకూడదు. ఒకవేళ ఏవైనా దేశాలు అలా చేస్తే, వాటిపై కూడా మేము ఆంక్షలు విధించాల్సి వస్తుంది" అని రూబియో హెచ్చరించారు. ట్రంప్ యంత్రాంగం ప్రధాన లక్ష్యం ఇరాన్ను అణ్వాయుధ శక్తిగా మారకుండా నిరోధించడమేనని రూబియో స్పష్టం చేశారు. "అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంత కాలం ఇరాన్ను అణ్వస్త్ర దేశంగా మారేందుకు ఎప్పటికీ అనుమతించం" అని ఆయన అన్నారు. ఇరాన్పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రాథమికంగా ఆర్థిక ఆంక్షలను ఉపయోగిస్తామని, అయితే అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని ఆయన తెలిపారు. ఇరాన్ తన ఆర్థిక వనరులను దేశ ప్రజల సంక్షేమానికి కాకుండా ఉగ్రవాదం, అణ్వాయుధాల కోసమే ఖర్చు చేస్తోందని రూబియో ఆరోపించారు. గత ఆరు నెలలుగా పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇటీవలి వారాల్లో ఇరు దేశాల మధ్య ఘర్షణలు పెరిగాయి. ఇరాన్ లక్ష్యాలపై రాత్రికి రాత్రే భారీ దాడులు చేశామని, అవసరమైతే మరోసారి దాడికి సిద్ధంగా ఉన్నామని అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. మరోవైపు, ఇరాన్ కూడా వెనక్కి తగ్గడం లేదు. తమ దేశం యుద్ధరంగంలో, దౌత్యపరంగా, ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కోవడంలో కొత్త వ్యూహాన్ని అవలంబించిందని ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ మొహసెన్ రెజాయీ హెచ్చరించారు. తమ కొత్త వ్యూహం అమెరికా పునాదులను కదిలిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

# చేపల పెంపకంతో అదనపు ఆదాయం

**జననినాదం,ఆసిఫాబాద్, సెప్టెంబర్03:** స్వయం సహాయక సంఘాల మహిళలు, ఉపాధి కూలీలు చేపల పెంపకం చేపట్టి ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవడంతో పాటు అదనపు ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. వ్యవసాయ భూముల్లో ఊట కుంటలు, నీటి కుంటలు, పంట కుంటలను నిర్మించుకుని వాటిలో చేపల పెంపకం చేపట్టడం ద్వారా ఆర్థికంగా ప్రయోజనం పొందవచ్చన్నారు.జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వి.బి.జి. రామ్‌జీ పథకం కింద నిర్మించిన కుంటల్లో ప్రధానమంత్రి కేఏఎస్‌వై ద్వారా జల్ జీవిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేప పిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ కె.హరిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి లబ్ధిదారులకు చేప పిల్లలను అందజేశారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల కుటుంబాలు, ఉపాధి కూలీలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుంటల్లో చేపల పెంపకంతో వ్యవసాయంతోపాటు మరో ఆదాయ మార్గం ఏర్పడుతుందని తెలిపారు. లబ్ధిదారులకు చేప పిల్లలను అందించేందుకు జల్ జీవిక స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి ఆంజనేయులు, జల్ జీవిక స్వచ్ఛంద సంస్థ సంచాలకులు పద్మాకర్, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల ప్రజాపాలనపై సంబరాలు

## మండల కేంద్రంలో బైక్ ర్యాలీ.. పెద్దఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 03:** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ నుజాయిత్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి గుండా భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండాలు చేతబట్టి, నినాదాలు చేస్తూ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ పాలనకు మద్దతుగా నినాదాలు చేశారు.



అనంతరం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ పాలన సాగిస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , సర్పంచులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉప సర్పంచ్ వాగ్మరే శ్రీకాంత్, మొహర్లే బాపూరావ్, రాథోడ్ సుదర్శన్, దండుగుల శ్రీనివాస్ , సాజీద్ దేశ్ ముఖ్,మొహర్లే నాగేష్, గిడ్డప్ప, గోగర్ల రాజయ్య,పెందూర్ వినేష్,ఆత్రం తిరుపతి, గుండి బాపూరావ్, దిలీప్,రమేష్, దుర్గం వినేష్ , ఉప సర్పంచ్ హీరు, చిన్ను, హన్మంతు, షేక్ ఫరూక్, దండుగుల హనుమంతు, రాంషన్,చటారేశంకర్, షేక్ బాబు, ఖదీర్, మురళి, ముస్తఫా, రాథోడ్ విజేష్, రాథోడ్ గోపి, అయూబ్ ఖాన్, పోర్ల వెంకటేష్, తిరుసుల్ల సాయికుమార్,అయూబ్ ఖాన్,సెందేహన్మంతు, షేక్ అజ్జు, రాంకిషన్ , మాచర్ల మారుతి, కిషన్ ,గంపూ, మాచర్ల తిరుపతి, రాథోడ్ ధూల్యా, గంటేవాడ్ మురళి, లక్మన్ , సురేష్ , సిద్దప్ప , మొహర్లే నాందేవ్ , అదే పాండురంగ , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యేలా నాణ్యమైన విద్యాబోధన

**జననినాదం,ఆసిఫాబాద్, సెప్టెంబర్03:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా, అర్థమయ్యే రీతిలో బోధిస్తూ నాణ్యమైన విద్య అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం ఆసిఫాబాద్ మండలం బూరుగూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థుల హాజరు పట్టికలు, విద్యాబోధన తీరు, పరిసరాలను పరిశీలించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అదనపు బోధన అందించడం ద్వారా వారి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం, నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు పాఠశాల పరిసరాలను



ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని పాఠశాలలో కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## అటవీ అనుమతులు త్వరగా పొందాలి

### కలెక్టర్ కె.హరిత

**జననినాదం,ఆసిఫాబాద్, సెప్టెంబర్03:** జిల్లాలో వివిధ ప్రభుత్వ పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అనుమతులు అవసరమైన పనులకు సత్వరమే అనుమతులు పొందేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, జిల్లా అటవీ అధికారి బాలమణి, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ అటవీ డివిజన్ అధికారులు భార్గవ్, అప్పయ్యతో కలిసి వివిధ శాఖల అభివృద్ధి పనులు, అటవీ అనుమతుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ–సర్వేలో రెవెన్యూ, అటవీ శాఖల మధ్య వివాదాలు ఉన్న భూములను జాయింట్ సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లు, ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.లింగాపూర్ మండలంలో టి.డబ్ల్యూ.ఐ.డీ.సీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రహరీ గోడ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన బీటీ రహదారులు, వంతెనలు, కల్వర్టు పనులకు



అవసరమైన అటవీ అనుమతులు సత్వరమే పొందాలని సూచించారు.పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రహదారులు, గ్రామ పంచాయతీ భవనాలు, మండల సమాఖ్య భవనాలు, సీసీ రహదారుల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మారుమూల గ్రామాలకు నెట్‌వర్క్ సేవలు అందేలా బీఎస్ఎన్ఎల్, జియో సెల్ టవర్ల నిర్మాణాలకు అవసరమైన అనుమతులు పొందుతూ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.అనుమతుల కోసం పనులను జాప్యం చేయకుండా.. అవసరమైన చోట అటవీ శాఖతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రకాశ్‌రావు, పంచాయతీరాజ్ ఈఈ ధర్మేందర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, నీటిపారుదల, రోడ్లు భవనాలు, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేకల కాపరిపై మూడు ఎలుగుబంట్ల దాడి

**జననినాదం,తిర్యాణి 03:** అటవీ ప్రాంతంలో మేకలు మేపుతున్న వ్యక్తిపై మూడు ఎలుగుబంట్లు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఘటన తిర్యాణి మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. రొంపల్లి పంచాయతీ పరిధిలోని నాయకపుగూడకు చెందిన మోడితే శంకర్ (54) సమీప అటవీ ప్రాంతంలో మేకలు మేపుతుండగా ఒక్కసారిగా మూడు ఎలుగుబంట్లు అతడిపై మూకుమ్మడిగా దాడి చేశాయి. దీంతో భయాందోళనకు గురైన శంకర్ కేకలు వేయడంతో సమీపంలోని పశువుల కాపరులు, రైతులు అక్కడికి చేరుకుని గట్టిగా అరుస్తూ ఎలుగుబంట్లను అడవిలోకి తరిమారు. దాడిలో శంకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతడిని చెలిమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అటవీ ప్రాంతంలో ఎలుగుబంట్ల సంచారంతో పశువుల కాపరులు, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు.



జననినాదం
శుక్రవారం 04 సెప్టెంబరు 2026

# విద్యా సంస్థలలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 03:** విద్యాభివృద్ధిలో భాగంగా విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాణ్యమైన విద్యా బోధన చేయాలని తెలిపారు. పాఠశాలలో విద్యారుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, ఓటర్లు సమర్పించిన వివరాల పరిశీలన అంశాలను పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి వారు సమర్పించిన దృవపత్రాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా చర్యలు తీసుకొని, ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ బికర్ణదాస్ లతో కలిసి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూముల రీ సర్వే, సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. రీ-సర్వే ప్రక్రియలో నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని, ఫీల్డ్ రిజిస్టర్, విలేజ్ రిజిస్టర్లలో వివరాలు నమోదు చేస్తూ, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రీ-సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నెన్నెల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి భూముల రీ సర్వే, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, విచారణ కార్యక్రమాల నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అదనపు గదుల పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయని, త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. భోజనశాల, వంటశాల లను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామ శివారులో గల భూములలో రైతులు వరి సాగు చేస్తున్న విషయాన్ని గమనించి వారితో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని, అధిక సాగునీటి అవసరం ఉన్న వరి సాగుతో నష్టపోయే ప్రమాదం ఉందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఓ.ఎఫ్.ఆర్., భూ సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 03:** జిల్లాలోని ఆర్.ఓ.ఎఫ్.ఆర్. భూ సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేద్దామని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ?ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు అన్నారు జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజనుల అటవీ హక్కుల గుర్తింపు చట్టం భూ సమస్యలు తదితర అంశాలపై చర్చించారు గిరిజనులకు సంబంధించిన భూ సమస్యలను చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవడం అర్హులైన గిరిజనులకు అటవీ హక్కుల చట్టం ద్వారా కల్పించాల్సిన హక్కుల అమలు అంశాలపై చర్చించారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. భూములకు సంబంధించిన సమస్యలను పరిశీలించి క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టడం ద్వారా గిరిజనులకు ఇబ్బందులు లేకుండా చూడాలని గిరిజనుల భూ హక్కుల పరిరక్షణకు సంబంధిత శాఖలు సమన్వయంతో సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు.

# పెద్దపల్లి జిల్లాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరే.

కమాన్ పూర్,సెప్టెంబర్ 3:
పెద్దపల్లి జిల్లాలోని మండల కాంగ్రెస్ అధ్యక్షుల పదవులను గురువారం పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రకటించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుల వివరాలు ఇలా ఉన్నాయి. ఐలి ప్రసాద్ మంథని ముత్తారం దొడ్డ బాలాజీ రామగిరి తులసిరామ్ గౌడ్ కమాన్ పూర్ సయ్యద్ పెద్దపల్లి కట్కూరి సుధాకర్ రెడ్డి ఓదెల మూల ప్రేమ్ సాగర్ రెడ్డి కాల్వ శ్రీరాంపూర్ గజవేన సదయ్య సుల్తానాబాద్ సతీష్ వెలిగేడు సామ రాజేశ్వర్ రెడ్డి జూలపల్లి బొజ్జ శ్రీనివాస్ టౌన్ వి అబ్బయ్య పెద్దపల్లి టౌన్ భూతగడ్డ సంపత్ అంతర్గాం సింగం కిరణ్ పాలకుర్తి ముఖ్యర శ్రీనివాస్ ధర్మారం లౌడియ రూట్ల నాయక్ తదితరులను నియమిస్తూ ఆయా మండలాల అధ్యక్షులకు పత్రాలను అందజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**





**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 03:** ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో వచ్చే సంవత్సరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామ అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, ప్రజలకు ఉపయోగకరంగా ఉండే పనులను ప్రణాళికలో చేర్చాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై గ్రామస్థుల అభిప్రాయాలను స్వీకరించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బ్లూ డాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.పద్మజతో కలిసి విద్యార్థులకు 30 సైకిళ్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన విద్యా వాతావరణం, నాణ్యమైన బోధన అందుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పడే విధంగా బ్లూ డాన్ స్వచ్ఛంద సంస్థ సైకిళ్లను అందించి సామాజిక బాధ్యతతో వ్యవహరించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, మందమర్రి మున్సిపల్ కమిషనర్ టి.రాజలింగు, మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సక్కు సతీమణిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**జననినాదం,తిర్యాణి 03:** ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు సతీమణిని గురువారం తిర్యాణి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చిత్తారీ సాగర్‌తో పాటు పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి గ్రామ పంచాయతీ సర్పంచ్ మడావి రాజేష్, గంభీరావుపేట సర్పంచ్ జుమ్మిడి కిష్టయ్య, నాయకపుగూడ సర్పంచ్ ఎదుల సుమలత శ్రీనివాస్, కన్నెపల్లి సర్పంచ్ తుంరం మాన్కు, తలండి సర్పంచ్ నైతం మంగు, ఉపసర్పంచ్ పవన్ నంద, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్యాల అశోక్, కోర్వి శ్రీనివాస్, పెద్దల చిన్నయ్య, చుంచు చంద్రమౌళి, బోర్లాకుంట విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 03:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- 2026లో నోటీసుల జారీ అనంతరం సంబంధిత ఓటర్ల నుండి స్వీకరిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, ప్రత్యేక ఉపపాలనాధికారి చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, డి.ఎ.ఓ. రమేష్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ--2026లో హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ క్రమంలో మార్కింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల విచారణ వేగవంతం చేయాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. జాబితాలో గల ఓటర్లు తమ వివరాలను సమర్పించేలా రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా చర్యలు తీసుకోవాలని, ఎస్.ఐ.ఆర్.--2026 ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**1000 రోజుల్లో ప్రజలకు అనేక పథకాలు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆత్రం శంకర్**



**జననినాదం,సిర్పూర్(యు), సెప్టెంబరు 03:** బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆత్రం శంకర్ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహించిన సంబరాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ముందుకు సాగుతోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.2 లక్షల రుణమాఫీ, ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, రూ.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేసిందో ముందుగా చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేసే ముందు గత పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యవర్గ సభ్యుడు సుద్దాల శ్రీనివాస్, సర్పంచులు పెందోర్‌గణపత్ రావు, ఎ,లక్ష్మణరావు, జానేశ్వర్‌రావు, సర్పంచ్ లక్ష్మీ భీర్ష , బాపూజీ, సర్పంచ్ అంభరావు, సిర్పూర్ యు ఉప సర్పంచ్ రామారావు,ఏఎంసీ డైరెక్టర్ లచ్చు,మాజీ వైస్ ఎంపీపీ ప్రకాష్, ఆత్రం దౌలతరావు,మాజీసర్పంచ్, ఎంపీటీసీ,వీణ బాయి,మాజీఎంపీటీసీ గోవింద్ రావు, సీతారాం, సీనియర్ నాయకులు సోయం మొతిరం, ఆత్రం నాగో రావు, మైనార్టీ నాయకులు షేక్ అరీఫ్, గోడం శ్రీనివాస్,దేవీదాస్, జగ్గారావు, జంగ్నాక్ కృష్ణ,ఉప సర్పంచులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 03:** జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్, నస్పూర్ తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. తాండూర్ తహసీల్దార్ కార్యాలయంలో రాబోయే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన పురోగతి పనులు, రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించి సంబంధిత అధికారులు చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పనులను నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు.అనంతరం నస్పూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ఐఆర్ పనుల పురోగతి, 22-ఏ భూములకు సంబంధించిన పనులను సమీక్షించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని, 22-ఏకు సంబంధించిన అంశాలను పరిశీలించి పెండింగ్ పనులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.మంచిర్యాల రాజస్వ మండల అధికారి నూతన కార్యాలయ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించి కార్యాలయ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాములవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు





**జననినాదం,సిర్పూర్(యు) 03:** సిర్పూర్(యు) మండలంలోని పాములవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ముందస్తుగా గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో చిన్నారులు ముస్తాబై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శ్రీకృష్ణుడి జన్మ విశిష్టత, ఆయన బోధించిన ధర్మం, సత్యం, ప్రేమ, స్నేహం వంటి విలువలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. పాటలు, నృత్యాలు, కొలాటం, శ్రీకృష్ణుడి బాల్య లీలల ప్రదర్శనతో చిన్నారులు అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ రాజేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శంకర్‌కు అటవీశాఖే మెరుగైన వైద్యం అందించాలి

**బాధితుడి కుటుంబానికి తక్షణ సాయం అందించాలి**

**జేఏసీ చైర్మన్ గుణవంతరావు**



**జననినాదం,తిర్యాణి 03:** ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయపడిన రొంపల్లి గ్రామానికి చెందిన మోడితే శంకర్‌కు అటవీశాఖ అధికారులే మెరుగైన వైద్యం అందించాలని తిర్యాణి మండల కుల సంఘాల జేఏసీ చైర్మన్ మడావి గుణవంతరావు అన్నారు. గాయపడిన శంకర్‌ను జేఏసీ నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. మేకలు మేపుకుంటూ అటవీ ప్రాంతానికి వెళ్లిన రొంపల్లి గ్రామానికి చెందిన శంకర్‌పై ఎలుగుబంట్లు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. అడవిపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులకు వన్యప్రాణుల నుంచి రక్షణ కల్పించాల్సిన బాధ్యత అటవీశాఖపై ఉందన్నారు. శంకర్ వైద్యానికి అయ్యే ఖర్చును కూడా అటవీశాఖే భరించి బాధితుడి కుటుంబానికి తక్షణ సాయం అందించాలన్నారు. వన్యప్రాణుల దాడులను అరికట్టేందుకు అటవీ ప్రాంతాల్లో పటిష్ఠ రక్షణ చర్యలు చేపట్టాలని, గిరిజనుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు వేడ్మ భగవంతరావు, బొమ్మగోని శంకర్, సోయం కట్టి, తాళ్ల శీను, కోవా శంకర్, తుంరం జలపతి, కాట్లే యస్వంత్‌రావు, రంగు లచ్చగౌడ్, రంగు అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు సమస్యలను ధైర్యంగా చెప్పాలి

**ఎస్ఐ కొమురయ్య**



**జననినాదం,సిర్పూర్(యు) 03:** బాలికలు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా ధైర్యంగా తెలియజేయాలని ఎస్ఐ కొమురయ్య అన్నారు. కేజీబీవీలో విద్యార్థినులకు మహిళల భద్రత, వ్యక్తిగత రక్షణ, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. బాలికల భద్రతకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మహిళా కానిస్టేబుల్ విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు

**గడువులోగా ఆధారాలు ఇవ్వాలి**

**ఇంచార్జి తహసీల్దార్ రాజలింగు**



**జననినాదం,సిర్పూర్(యు) 03:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మండలంలోని 'నో మ్యాపింగ్' ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు ఇంచార్జి తహసీల్దార్ రాజలింగు తెలిపారు. ఓటర్ల వివరాలను పరిశీలించి, సంబంధిత వ్యక్తులకు నోటీసులు అందజేస్తున్నామన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు అవసరమైన ఆధారాలతో నిర్ణీత సమయంలో అధికారులను సంప్రదించాలని, ఓటరు జాబితాలో పేరు, ఇతర వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ చెక్ చేసుకోవాలని, ఓటర్లందరూ సవరణ ప్రక్రియకు బిఎల్ఓలను సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోని ఆంగన్వాడి జాధవ్ దేవికా, కోత్తురి ఆంద్రయ్య, ఉప సర్పంచ్ పెందోర్ రాము,ఓటురులు పాల్గోన్నారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

**మాజీ వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 03:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గురువారం కెరమెరి మండలం కేస్లాగూడ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసాలను వివరిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు రాథోడ్ అంబాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపి, బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టిందని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తవుతున్నా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు.రైతు భరోసా, రైతు బీమా అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సాగు పనులు ఊపందుకున్న సమయంలో రైతులకు అవసరమైన యూరియా సైతం తగినంతగా అందించలేకపోతోందని విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతోపాటు వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో కేస్లాగూడ సర్పంచ్ కుంరం సుంగుబాయి, తాజా మాజీ జడ్పీటీసీ దృపదాబాయి, తాజా మాజీ ఎంపీపీ పెందూర్ మోతిరాం, మాజీ ఎంపీటీసీ ఇఫ్టేకర్ అహ్మద్ దేశ్‌ముఖ్, ధనోరా ఉపసర్పంచ్ రిజ్వాన్, మాజీ ఉపసర్పంచ్ యూనుస్, నాయకులు కుద్దూస్, గుజ్జుల వెంకటేష్, కొమరం గుణవంత్ రావు,తదితరులు పాల్గోన్నారు.

## ఎలుగుబంటి దాడి బాధితుడికి ఆర్థిక సాయం అందించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంచందర్



**జననినాదం,తిర్యాణి 03:** ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయపడ్డ రొంపల్లి పంచాయతీ పరిధిలోని నాయకపు గూడ గ్రామానికి చెందిన మోడితే శంకర్‌ను మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రాంచందర్ గురువారం ఆసుపత్రిలో పరామర్శించారు. శంకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించి అండగా ఉంటామని భరోసానిచ్చారు.

**మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు...**

శంకర్‌ను మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలించినట్లు తిర్యాణి రేంజర్ రమాదేవి తెలిపారు. బాధిత కుటుంబానికి ముందస్తు పరిహారం అందించినట్లు చెప్పారు. అటవీ ప్రాంతాల్లో మేకలు, పశువులు మేపే రైతులు, కాపరులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎలుగుబంట్ల సంచారం ఉన్న ప్రాంతాల్లో ఒంటరిగా వెళ్లొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొట్నాక గణపతి, రొంపల్లి సర్పంచ్ సిడం కృష్ణారావు, ఎస్సీ సెల్ మండల నాయకుడు మల్యాల అశోక్, మండల కార్యదర్శి కోవా శంకర్, నాయకులు ఆత్రం జలపతి, పూసం రాజు తదితరులు పాల్గొన్నారు.

# మౌనం వీడుదాం మార్పు తెద్దాం

**(సెప్టెంబర్4 అంతర్జాతీయ లైంగిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా)**




ఒక సమాజం ఎంతవరకు ప్రగతి సాధించిందో అక్కడ ఉన్న మహిళలు సాధించిన ప్రగతిని బట్టి నేను లెక్కిస్తాను.బిడాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ సమాజ ప్రగతిలో స్త్రీ పురుషులు సమాన భాగస్వాములు. ఒక దేశం సమగ్రాభివృద్ధిని ఆ దేశంలో ఉన్న స్త్రీ పురుష సమానత్వం నిర్దేశిస్తుంది. సమాజ ఆర్థిక రాజకీయ సాంస్కృతిక వికాసంలో స్త్రీ పురుష పాత్ర గణనీయమైన ప్రభావాన్ని కలిగి ఉన్నపటికీ పురుషులతో పోలిస్తే మహిళలు అనేక రకాల వేధింపుల విష వలయాలలో చిక్కుకుపోయారు.మహిళ పై లైంగిక వేధింపులు పెరుగుతున్నాయి.అంతర్జాతీయ లైంగిక ఆరోగ్య దినోత్సవం సెప్టెంబర్ 4వ తేదీన ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. లైంగిక ఆరోగ్యం హక్కులు మరియు సురక్షితమైన లైంగిక ప్రవర్తనపై సమాజంలో అవగాహన పెంచడం దీనికి సంబంధించిన సామాజిక అపోహలను తొలగించడం ఈరోజు ప్రధాన ఉద్దేశం చరిత్ర 2010లో వరల్డ్ అసోసియేషన్ ఫర్ సెక్స్ హెల్త్ అనే అంతర్జాతీయ సంస్థ పిలుపు మేరకు 2010 సెప్టెంబర్ 4న మొదటిసారిగా ఈరోజు నిర్వహించారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం ప్రత్యేకమైన నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు సదస్సులు సమావేశాలను నిర్వహిస్తుంది. ముఖ్య ఉద్దేశం లైంగిక హక్కులు మానవ హక్కులుప్రతి ఒక్కరికి తమ శరీరంపై లైంగిక ఎంపికలపై పూర్తి హక్కులు ఉంటాయని ఇది కూడా ప్రాథమిక మానవ హక్కుల్లో ఒక భాగమని గుర్తించడం.అవగాహన పెంపొందించడం లైంగికంగా సంక్రమించే వ్యాధులు (STI s/HIV)అవాంచిత గర్భధారణలను ఎలా నివారించాలో అవగాహన కల్పిస్తారు.అపోహలను తొలగించడం సమాజంలో లైంగిక ఆరోగ్యం గురించి మాట్లాడానికి ఉండే సంకోచాన్ని వివక్షను దూరం చేయడం.పరస్పర అంగీకారం లైంగిక సంబంధాలలోఇరుపక్షాల గౌరవం నమ్మకం మరియు పరిష్కార అంగీకారం యొక్కప్రాధాన్యతను గుర్తించడం.2026 ప్రత్యేక సంవత్సరం థీమ్ ఎవ్రీ బాడీ(every body)లైంగిక ఆరోగ్యం హక్కులు న్యాయం మరియు ఆనందము అనేటువంటివి మినాహాయింపులు లేకుండా ప్రతి ఒక్కరికి సమానంగా చెందుతాయి. అని థీమ్ యొక్క ముఖ్య ఉద్దేశం.భారత దేశములో జరుగుతున్న లైంగిక వేధింపులులిమహిళలపైఅత్యధిక నేరాలు నమోదు అవుతున్న రాష్ట్రాల్లో మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్ ఆ తర్వాత స్థానంలో మహారాష్ట్ర రాజస్థాన్ పశ్చిమ బెంగాల్ మధ్యప్రదేశ్ ఉన్నాయి.జనాభా పరంగా ఎక్కువ క్రైమ్ రేటు దేశములో ప్రతి లక్ష మంది జనాభాలో జరిగే నేరాల శాతం దేశ.రాజధాని డిల్లీ లో నమోదు అయింది. తర్వాత హర్యానా తెలంగాణ రాజస్థాన్ రాష్ట్రాలున్నాయి.మహా నగరాలు డిల్లీ మహిళలకు ప్రమాదకరంగా మారినట్టు సర్వేలు తెలుపుతున్నాయి. కలకత్తా సురక్షితమైన నగరంగా నిలిచింది.నేరాలు రకాలుNCRB సర్వే ప్రకారం మహిళలపై జరిగే నేరాలలో భర్త లేదా బంధువుల వేధింపులు(31.4 శాతం) మొదటి స్థానంలో ఉండగామహిళల శీలానికి భంగం కలిగించే లైంగిక వేధింపులు దాడికి పాల్పడటం(18.7 శాతం) అత్యాచారాల((7.1 శాతం)లైంగిక వేధింపుల నిర్మూలన చట్టాలుకొత్త భారతీయ న్యాయ సంహిత2023( BNS)సెక్షన్ 74 మహిళల శీలానికి భంగం కలిగించడం ఒక మహిళను లంగికంగా వేధించాలనే ఉద్దేశముతో ఆమె పైబలాత్కారం చేయడం దాడి చేయడం పాల్పడితేకఠిన శిక్ష ఉంటుంది.పని ప్రదేశాలలో మహిళల పై లైంగిక వేధింపులు నిరోధక.చట్టంఈ చట్టం ప్రకారం ప్రతి సంస్థ పరిశ్రమ 10 మంది కంటే ఎక్కువ ఉంటే ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీర్పాటు చేయాలి.పని చేసే చోట మహిళలు తమకు కలిగిన వేధింపులను ఈ కమిటీకి పిర్యాదు చేస్తారు. కమిటీ.విచారణ జరిపి సంబంధిత వ్యక్తిపై చర్య తీసుకొమ్మని యాజమాన్యానికి రికమెండ్ చేస్తారు.ఫాక్సో చట్టం 2012

18 సంవత్సరాల వయసు లోపు ఉన్న బాల బాలికలపై జరిగే ఎలాంటి లైంగిక్.వేధింపులు దాడుల నుండి రక్షించడానికి ఈ చట్టం తీసుకొచ్చారు.ఈ నేరాలకు నాన్ బెయిల్ వారెంట్ ఇస్తారుకేసులను సత్వరమే పరిష్కరిస్తారు కేసులను విచారించి జైలు లేదా జీవిత ఖైదు విధిస్తారు.గృహ హింస నిరోధక చట్టం 2005వివాహ బంధంలో లేదా కుటుంబములో మహిళలు ఎదురుకునే శారీరక మానసిక లైంగిక వేధింపుల నుండి ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది.

భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి వై చంద్రచూడ్ సమాజంలో మార్పు అనేది తరగతి గదుల నుంచే ప్రారంభం కావాలి. యువత ముఖ్యంగా విద్యార్థులు మహిళలు హక్కులను గౌరవించడం మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారానే మనం ఒక సురక్షితమైన సమనత్వంతో కూడిన భారతదేశాన్ని నిర్మించగలం.

బిజస్టిస్ డివైస్ చంద్ర గౌడ్

న్యాయం మరియు భద్రతా కేవలం కోర్టులలోనే కాదు. సమాజంలోని ప్రతి ఒక్కరి ఆలోచనలోను ఉండాలి. వేధింపులకు వ్యతిరేకంగా గొంతే ఎత్తే ధైర్యాన్ని బాధితులు అండగాలిచే సంస్కారాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలి

బిజస్టిస్ ఎస్ వి రమణ(మాజీ భారత ప్రధాన న్యాయమూర్తి)

భారత దేశ మాజీ ప్రధాన న్యాయమూర్తులు చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వాలకు కనువిప్పు కావాలి.భారత ప్రభుత్వం నూతన విద్యావిధానంలో మహిళా సాధికారిత రాజ్యాధికారం లో మహిళా వాటా పెంచటానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.మహిళాభివృద్ధే మానవాభివృద్ధిగా అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టాలి.మహిళలపై జరిగే లైంగిక వేధింపులను ఆర్టికట్టడానికిన్యాయ పరమైన చట్టపరమైన సంస్కరణలు ప్రవేశ పెట్టాలి.మహిళా సంక్షేమం మహిళా హక్కుకు భద్రత అంశాలను నూతన విద్యావిధానంలో పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి.పౌరసమాజం ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా మహిళల పై జరిగే లైంగిక.వేధింపులను అరికట్టడానికి సోషల్ కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలిమహిళాభివృద్ధే మానవాభివృద్ధిదిశగా సమాజం ఉద్యమించాలి.



**నేదునూరి కనకయ్య,అధ్యక్షులు**
**తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**రచయిత కాలమిస్ట్**
**9440245771 , కరీంనగర్**

Printed, Published and Ownedby **JADAV ROHIDAS**, and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460